విశాలాంధ్ర కృష్ణా జిల్లా

బందరు రూరల్ సీఐగా బాష బాధ్యతలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : రాజమండ్రి ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న భాష సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది బందరు రూరల్ సీఐగా బదిలీపై వచ్చారు. రూరల్ సీఐగా విధులు నిర్వహిస్తున్న ప్రసన్న వీరయ్య గౌడ్‌ను వీఆర్‌లో పెడుతూ డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ స్థానంలో గురువారం హబీబ్ బాషా బాధ్యతలు స్వీకరించారు. రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బంది పుష్పగుచ్ఛాలతో ఆయనను స్వాగతం పలికారు. అనంతరం జిల్లా ఎస్పీ పి.జాషువాను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. బాషాను అధికారులు అభినందించగా హబీబ్ బాషా గతంలో రాబర్ట్ సన్ పేట ఎస్ఐగా విధులు నిర్వర్తించారు.

ప్రతిభా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక భారతీయ జీవిత భీమా 67 వారోత్సవాలను భాగంగా గుడివాడ పట్టణ స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో విద్యాలయ ఇంగ్లీషు మీడియం విద్యార్థిని మూడెడ్ల పూర్ణ శ్రీపునీత్ ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించడం అభినందనీయమాని జిల్లా కన్సుమార్ ఫోరమ్ కోర్టు జడ్జి నందిపాటి పద్మారావు, గుడివాడ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఎ.వి.వి సత్యనారాయణలు అన్నారు. గురువారం స్థానిక జీవితభీమ కార్యాలయంలో విద్యార్థులను అభినందించే కార్యక్రమం నిర్వహించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాలయ విద్యార్థులు అత్యధిగా ప్రతిభా కనబరించి అధిక బహుమతులను అందుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్స్ బొప్పన వెంకట విజయభాస్కర్, శాంతి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేసేందుకే సంక్షేమ పథకాలు : మంత్రి జోగి

విశాలాంధ్ర-పెడన : పేద, మధ్యతరగతి ప్రజలకు ఉదారంగా మేలు చేయాలనే దృఢ సంకల్పం తో సంక్షేమ పథకాలు జగన్మోహన్ రెడ్డి నిర్విరామంగా అమలు చేస్తున్నారని, దేశంలోనే అత్యధికంగా రూ.2,750 పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మధ్యాహ్నం పెడన నియోజకవర్గ పరిధిలో మడక గ్రామంలోని 12 క్లస్టర్లు 512 ఇళ్ల సందర్శనలో భాగంగా ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం ఆయా కుటుంబాలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గూర్చి వారికి వివరించారు. మడక గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను మంత్రి జోగి రమేష్ ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ గ్రామస్తులతో మాట్లాడుతూ, చిన్న బిడ్డల నుండి వృద్ధుల వరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, అసాధ్యం అనుకున్న వాటిని సుసాధ్యం చేస్తున్న నాయకుడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనికొనియాడారు. ఈ కార్యక్రమంలో మడక సర్పంచ్ జోగివెంకటలక్ష్మి, పెడన ఎంపీపీ రాజులపాటి వాణి, పెడన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గరికపాటి చారుమతి రామానాయుడు, పార్టీ మండల కన్వీనర్ కొండవీటి నాగబాబు, తహసిల్దార్ మధుసూదన్ రావు, ఎంపీడీవో వి. రెడ్డయ్య, మండల విద్యాశాఖ అధికారి - 2 వైవి హరినాథ్, ఈవో ఆర్ డి ఎం.జయ రామ్, కాకర్లమూడి ఎంపిటిసి పరసా వాకాలమ్మ, కో-ఆప్షన్ సభ్యులు కనకవల్లి వెంకటేశ్వరరావు (పాల్), వర్కింగ్ ప్రెసిడెంట్ లోయ ఆంజనేయులు, పెడన మండల సచివాలయ కన్వీనర్ బెజవాడ నాగబాబు స్థానిక నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఏపీ మెడికల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగస్తులు, కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కనీస వేతనం రూ.25 వేలు ఇవ్వాలని ఏఐటీయూసీ మచిలీపట్నం అధ్యక్షులు బెల్లంకొండ కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో బందరు ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్స్, వర్కర్స్ సమావేశం గురువారం ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కే.అంజనేయ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కోటేశ్వరరావు మాట్లాడుతూ ఏపీ మెడికల్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు వేలాది మంది చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ రంగంలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ స్కావెంజర్స్, ల్యాబ్ టెక్నీషియన్ ఎన్ఎంఆర్, ఎంఎన్ఓ, అటెండర్స్, నర్సులు తదితర వృత్తుల్లో వేల మంది పనిచేస్తున్నట్లు చెప్పారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏ విధమైన సంక్షేమ పథకాలు అందటం లేదన్నారు. గత కరోనా కాలంలో ఈ మెడికల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగస్తులు తమ ప్రాణాలు లెక్క చేయకుండా ప్రజల ప్రాణాలు కాపాడారని తెలిపారు. అలాంటి వాళ్లకు సరైన వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వట్లేదన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని మెడికల్ రంగంలో కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. రాబోయే కాలంలో కార్మికులందరూ ఒక తాటి మీద నిలబడి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేయబోయే పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అడ్వకేట్ సిహెచ్ రాజేష్, సెక్యూరిటీ సూపర్వైజర్ కే. అజయ్ గుప్తా, కే. వెంకటేశ్వర్ రావు, పి శ్రీనివాసరావు, ఏఎల్ రాజు, అనంతలక్ష్మి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల్లో వణుకు : బొడ్డు

విశాలాంధ్ర-పెడన : లోకేష్ పాదయాత్రతో వైకాపా నాయకుల్లో వణుకు పుడుతోందని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. యువగళం పాదయాత్ర వాలంటీర్లకు, యువగళం బృందం పై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు గురువారం ఒక పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర భీమవరం నియోజవర్గంలో జరుగుతున్న నేపథ్యంలో వైకాపాకు చెందిన సైకోలు కవ్వింపు చర్యలకు పాల్పడి రాళ్లు రువ్వితే అడ్డుకోవలసిన పోలీసులు, యువగళం బృందం పై అక్రమ కేసులు పెట్టడం అప్రజా స్వామికమని అన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన లోకేష్ పాదయాత్ర ఆగదని రెట్టించిన ఉత్సాహంతో లోకేష్ లోకేష్ అడుగులు వేస్తూ పాతాళంలోకి తొక్కుతారని అన్నారు. రోజు రోజుకి తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణకు గాలి పార్టీ కుట్రలు పన్నుతున్నారని రాబోవు రోజుల్లో గాలి పార్టీకి ఎదురుగాలి తప్పదని ఆయన హెచ్చరించారు.

మర్రివాడ కాల్వలో పడి యువకుడి మృతి

విశాలాంధ్ర-పమిడిముక్కల: మర్రివాడ రైవిస్ కాలువ లాకుల వద్ద గురువారం ప్రమాదవశాత్తు

కాలువలో పడి యువకుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక మర్రివాడకు చెందిన రాజులపాటి రవి కుమార్ (35) గండిగుంటలో విద్యుత్ స్టేషన్ లో ఉద్యోగి. ప్రమాదవశాత్తు మర్రివాడ లాకుల వద్ద కాలువలో పడిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఓటర్ల నమోదు తనిఖీ

గుడపాడులో క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న ఈఆర్ఓ, తహశీల్దార్ గాకార్యాలయంలో ఓటర్ లిస్ట్ పరిశీలిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-కూచిపూడి : పామర్రు నియోజక వర్గంలోని మొవ్వ మండలంలో గత ఏడాది జనవరి 5వ తేదీ నుంచి నేటి వరకు జరిగిన ఓటర్ల తొలగింపు సంబంధించిన వివరాలను పామర్రు నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి,జిల్లా బీసీ సంక్షేమ అధికారి అద్దంకి శ్రీనివాసరావు ఆయా వి.ఆర్..ఓ, బి ఎల్ఓల ద్వారా వివరాలు సేకరించారు. ఈ సందర్భం గా తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఉద్దేశించి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, వివాదాలకు తావు రాకుండా నిర్వహించాలని ఆదేశించారు. మండలంలో తొలగించిన వాటికి సంబంధించిన మూడు రకాల రికార్డులను, ఓటరు యొక్క నోటీసులను, పంచనామా పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 1200 ఓట్లకుమించకుండా ఉండేలా చూడాలని, ప్రతి ఓటర్లకు ఇంటి నెంబరు ఉండాలని, ఆ ఇంటి నంబరు ఏ పోలింగ్ కేంద్రంలోకి వస్తుందో స్పష్టమైన సమాచారం ఉండాలని ఆయన సూచించారు. మండలంలో చనిపోయిన ఓటర్ల వివరాలు సేకరించారు. అనంతరం ఆయన క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. దీనిలో భాగంగానే మొవ్వ గ్రామంలోని 212వ పోలింగ్ కేంద్రంలో చనిపోయిన 38 మంది వివరాలను పరిశీలించారు. వాటిల్లో కూచిపూడి వెళ్లే ప్రాంతంలో ప్రాంతంలో నివాసం ఉంటూ చనిపోయిన వృద్ధులైన భార్యాభర్తల ఓటర్ల వివరాలను వారి కుమారుడు నెరుసు శ్రీనివాసరావు(డీలర్) ద్వారా సేకరించారు. అదేవిధంగా గూడపాడు గ్రామంలో 216 పోలింగ్ బూత్ పరిధిలో చనిపోయిన 33 మంది ఓటర్లను తొలగించారు. ఆ గ్రామం లో క్షేత్రస్థాయి పరిశీలనలో తొలగించిన ఓటర్ల కుటుంబ సభ్యుల నుంచి వివరాలను తెలుసుకున్నారు. ఈయనతో పాటు అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, తహశీల్దార్. సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, మొవ్వ, గూడపాడు గ్రామాల వీఆర్ఓ కూడేటి వెంకటేశ్వరరావు (బి.ఎల్.ఓ.)లుపాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో జమీదింట కుర్రు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని జమీదింటకుర్రు గ్రామ పంచాయతీ సర్పంచిగా పునుకొల్లు శివరాం ప్రసాద్ బాధ్యతలు స్వీకరించి ఆగస్టు 13వ తేదీ నాటికి రెండున్నర సంవత్సరములు పూర్తయిన సందర్భంగా గ్రామ అభివృద్ధి విషయమై తన కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ తమ గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ వహించి, నాడు నేడు నిధులు రూ 13 లక్షలతో ఎంపీపీ పాఠశాల భవనమును, అంగనవాడి భవనం రూ 16 లక్షలతో, పంచాయతీ భవనం నిర్మాణం రూ 15 లక్షలతో, జల జీవన్ మిషన్ నిధులు రూ 16 లక్షలతో ఇంటింటికి కులాయి ఏర్పాటు చేయటం జరిగిందని సర్పంచ్ వివరించారు. అలాగే గుడివాడ నుండి మానికొండ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి గ్రామంలోకి సుమారు ఒక కిలోమీటర్ రోడ్డు నిర్మాణం కోసం మరియు దళిత స్మశానం కొరకు మరో 20 సెంట్లు కావలసి ఉన్నందున పై విషయాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి త్వరలో పూర్తి చేద్దామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. అనంతరం గ్రామంలో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం బాలమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న సమారాధన చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పోషకాహార అంతరాన్ని తగ్గించడానికి హెర్బాలైఫ్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: గ్లోబల్ న్యూట్రిషన్ రిపోర్ట్ 2021 ప్రకారం, 13 ప్రపంచ పోషకాహార లక్ష్యాలలో 7 లక్ష్యాలను చేరుకోవడంలో భారతదేశం "ఆఫ్-కోర్సు"గా ఉందని హెర్బాలైఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్ట్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, అజయ్ ఖన్నా తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన దేశ ఆరోగ్య సంరక్షణ సేవలను బలోపేతం చేయడంలో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కమ్యూనిటీలలో అర్థవంతమైన మార్పు కోసం ప్రభుత్వం, వ్యాపార మరియు ఇతర వాటాదారులు వ్యూహాత్మక లక్ష్యాలకు మద్దతుగా కలిసి రావాలనీ, జాతీయ ఆరోగ్య విధానం 2017కి అనుగుణంగా ఈట్ రైట్ ఇండియా ప్రచారం కోసం భారత ఆహార భద్రతా ప్రమాణాల అథారిటీ (ఎఫ్ఎస్ఎస్ఎఐ)తో కలిసి పని చేస్తున్నందుకు హెర్బాలైఫ్ గర్వంగా ఉందన్నారు. మేము ఫుడ్ అవుట్లెట్ల మౌలిక సదుపాయాలను, శిక్షణ పొందిన ఫుడ్ హ్యాండ్లర్లను అప్ గ్రేడ్ చేసామనీ సురక్షితమైన, ఆరోగ్యకరమైన మరియు పోషకమైన ఆహార ఎంపికలను అందించడానికి కస్టమర్ల అవగాహన మరియు నైపుణ్యాన్ని మెరుగుపరచామని వివరించారు.

గోపీచంద్ రచనలు ఉపయోగం : కమిషనర్

విశాలాంధ్ర-గుడివాడ : త్రిపురనేని గోపీచంద్ రచనలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉండేవని వి.మురళీకృష్ణ అన్నారు. గురువారం స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమశ్రేణి గ్రంథాలయంలో తెలుగుభాషా వికాస సమితి ఆధ్వర్యంలో త్రిపురనేని గోపీచంద్ 113వ జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత పలువురు త్రిపురనేని గోపీచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రపంచ తెలుగు మహాసభల ప్రధాన కార్యదర్శి డా.జి.వి.పూర్ణచంద్‌కు త్రిపురనేని గోపీచంద్ స్మారక పురస్కారం-2023ను అందించారు. ఈ సందర్భంగా తెలుగుబాషా వికాస సమితి అధ్యక్షులు డిఆర్‌బి ప్రసాద్ మాట్లాడుతూ సమాజానికి ఎంతో మేలు కలిగించే రచనలు చేసిన త్రిపురనేని త్రినాద్ జయంతిని తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ సుబ్బారావు, చింతపల్లి వెంకటరమణ, భవిరి శంకర్‌నాథ్, మోకా మాధవరావు, గాదె మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా యువజన కార్యదర్శిగా పులగం

విశాలాంధ్ర-కుత్తివెన్ను : వైఎస్సార్‌సీపీ కృష్ణాజిల్లా యువజన విభాగం కార్యదర్శిగా పులగం నాయుడు నియమించారు. ఈ మేరకు నియామకాన్ని మంత్రి జోగి రమేష్ ప్రకటిస్తూ నాయుడుని ఘనంగా సత్కరించారు. పార్టీ కోసం కష్టపడి పని చేయాలని మంత్రి జోగి సూచించారు. పార్టీ కోసం కష్టపడే వారికి పార్టీలో ఎప్పుడు సముచిత స్థానం ఉంటుందని ఈ సందర్భంగా జోగి అన్నారు. పార్టీలో క్రియాశీలంగా ఉండే కార్యకర్తలకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు నాయుడికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో తనను నమ్మి తనకు అప్పజెప్పిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా నాయుడు అన్నారు. తనకు పార్టీపదవిలో నియమించిన మంత్రి జోగి రమేష్ కు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

హజరత్ ఇమామ్ హుస్సేన్‌కి రక్తతర్పణం

విశాలాంధ్ర-పమిడి ముక్కల : అలినకీపాలెంలో మొహ్మద్ ప్రవక్త మనవడైన హాజరత్ ఇమామ్ హుస్సేన్ 40 రోజు అర్భయిన్ సందర్భంగా గురువారం హాజ్రత్ ఇమామ్ కమిటీ ఆధ్వర్యంలో అలం మరియు జారి లను ఊరేగింపు చేసి అషుర్ ఖాన్ ఇమామ్ హుస్సేన్ వద్ద ముస్లిం లు రక్తతర్పణం చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గురువు లు పాల్గొన్నారు.

బందరులో శ్రీకృష్ణ జన్మాష్టమి

విశాలాంధ్ర-మచిలీపట్నం : పల్లపాటి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంటు సభ్యులు కొనకల్ల నారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది ఆయన అన్నారు. పల్లపాటి సుబ్రహ్మణ్యం హిందూ ధర్మం పరిరక్షణలో భాగంగా కృష్ణాష్టమితో పాటు అన్ని పండుగలను సాంప్రదాయపద్ధంగా నిర్వహిస్తారని ముఖ్యంగా వస్తుంది అన్నారు. కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ వాసుదేవ గోశాల వారు నిర్వహించే కృష్ణాష్టమి వేడుకలు ఐక్యతకు చిహ్నం అని ఆయన అన్నారు. దేవాది దేవుడు పలికిన పలుకులు భగవద్గీత ప్రతి ఒక్కరును ఆచరించినవాల్సిన అవసరం ఉందన్నారు.

భగవద్గీతలోని మానవ సమాజ జీవన విధానం అందులో ఇమిడి ఉందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కుంచె నాని, పంతం గజేంద్ర, పి వి ఫణికుమార్, యాదవ్ సోదరులు, గో ప్రేమికులు, కృష్ణభక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

స్వచ్ఛమైన గాలి కోసం అందరూ పాటుపడాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రకృతిలో స్వచ్ఛమైన గాలి కోసం సమాజం లోని ప్రతి ఒక్కరూ పాటుపడా లని ఆచార్య నాగార్జున విశ్వవి ద్యాలయం ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య పీ బ్రహ్మాజీరావు అన్నారు. గురువారం కాకరపర్తి భావనారాయణ కళాశాల ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాల ఆధ్వర్యంలో నీలి ఆకాశం కోసం అంతర్జాతీయ స్వచ్ఛమైన గాలి దినోత్సవం సందర్భంగా 'స్వచ్ఛమైన గాలి కోసం అందరం' అంశంపై సదస్సును ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీ బ్రహ్మాజీరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా చోటు చేసేకుంటున్న సాంకేతిక ప్రగతి పర్యావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు. ప్రధానంగా ప్రకృతిలో కీలకమైన గాలి నాణ్యత రోజురోజుకు దిగజారుతుందన్నారు. వాయు కాలుష్యం పెరుగుతుండటం తో మానవుల ఊపరితిత్తుల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. కేవలం మానవులకే కాకుండా సమస్త జీవరాశి గాలికాలుష్యంతో ప్రమాదంలో పడిందన్నారు. వాయు కాలుష్యాన్ని వీలైనంత వరకూ తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా వస్తున్న పరిస్థితులను విద్యార్థులు గమనిస్తూ ప్రకృతిలో జరిగే కాలుష్యాన్ని నివారించేందుకు పాటుపడాలని సూచించారు. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి విజయవాడ రీజనల్ ఆఫీసర్ ఎస్ విజయసారధి మాట్లాడుతూ విద్యార్థులు కాలుష్య కారకాలను తెలుసుకోవాలన్నారు. కాలుష్యాన్ని నివారించేం దుకు పాటుపడాలన్నారు. ముఖ్యంగా కాలుష్య నివారణకు సంబంధించి నూతన ఆవిష్కరణలు తీసుకురావాలన్నారు. కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు డాక్టర్ వీ నారాయణరావు అధ్యక్షత వహించారు. విభాగాధిపతి సిహెచ్ నాగభూషణం, అధ్యాపకులు ఆర్ ఉదయ్‌కుమార్, ఏహెచ్‌డీ ప్రకాష్, జీ హేమలత తదితరులు పాల్గొన్నారు.

అన్ అకాడెమీ అన్‌సాట్-2023 పరీక్ష

విశాలాంధ్ర -విజయవాడ(వన్‌టౌన్) : అన్ అకాడెమీ అధ్వర్యంలో అక్టోబర్ లో స్కాలర్ షిప్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు సెంటర్ హెడ్ వంశీ కృష్ణా రెడ్డి తెలిపారు. బెంజ్ సర్కిల్ వద్ద గల సంస్థ కార్యాలయంలో గురువారం పరీక్షకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ అకాడెమీ, విదీషా ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్తంగా ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంజనీరింగ్, డాక్టరు కలలను సాకారం చేసుకునేందుకు విద్యార్థులు కోచింగ్ కొరకుమహా నగరాలకు వెళ్లకుండా నగరంలోనే అన్ అకాడెమీ అందుబాటులో వుందని అన్నారు. ఐ ఐ టి, నీట్ లో అనుభవం కలిగిన అధ్యపకులచే శిక్షణ అందిస్తున్నామని అన్నారు. తాము నిర్వహించే పరీక్షకు 9 వ తరగతి నుండి 12 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆఫ్ లైన్, ఆన్ లైన్ ద్వారా పరీక్ష రయవచ్చని తెలిపారు. అక్టోబర్ 1, 8,15 తేదీలలో అన్ అకాడెమీ సెంటర్లో నిర్వహించే ఈ పరీక్షకు విద్యార్థులు రిజిస్టర్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ పోస్టర్ నీ తొలుత ఎన్ డి ఆర్ ఎఫ్ కమాండెంట్ జహిద్ ఖాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తన్నీరు ప్రసాద్ రావు, బిజినెస్ హెడ్ గోపీనాథ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిజిటల్ కన్స్యూమర్ లోన్స్ కార్డ్‌లెస్ ఈజీఈఎంఐను ప్రారంభించిన హెచ్‌డీఎఫ్‌సీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎండ్-టు-ఎండ్ డిజిటల్ కన్స్యూమర్ లోన్‌లు- 'కార్డ్‌లెస్ ఈజీఈఎంఐ'లను అందుబాటులోకి తీసుకువచ్చామని ప్రకటించింది. అందరికీ రుణాన్ని అందించేందుకు 100 శాతం డిజిటల్-ఫస్ట్ పే లేటర్ ప్లాట్‌ఫారమ్ షాప్‌సేతో బ్యాంక్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. ముంబయిలో జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2023లో ప్రారంభించిన ఈ వినూత్న ఆఫర్ పూర్తిగా డిజిటల్, వేగవంతమైన రుణాల అనుభవం వైపు గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. 'కార్డ్‌లెస్ ఈజీఈఎంఐ' పథకం ద్వారా భౌతిక పత్రాలు లేదా సహాయం అవసరం లేకుండా రుణ ప్రయోజనాలను తేలికగా అందుకునుందకు వినియోగదారులకు సాధికారత కల్పిస్తుంది. బ్రాండ్‌లు, వ్యాపారులతో ఈ లోతైన అనుసంధానం ద్వారా వినియోగదారులు అందరూ ఐదు నిమిషాలలోపు రుణాన్ని పొందగలుగుతారు.

ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ గ్యారెంటీ బెనిఫిట్ ఉత్పత్తుల విక్రయంలో 158 శాతం వృద్ధి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 2020 ఆర్థిక సంవత్సరం నుండి 2023 ఆర్థిక సంవత్సరం వరకు దాని హామీ ఇవ్వబడిన పొదుపు ఉత్పత్తుల (గ్యారెంటీడ్ సేవింగ్స్ ప్రొడక్ట్స్) విభాగంలో 158 శాతం వృద్ధిని నమోదు చేసింది. వృద్ధి పరంగా ఈ పెరుగుదల హామీ ప్రయోజనాలను అందించే ఉత్పత్తుల పట్ల కస్టమర్ ప్రాధాన్యతను స్పష్టంగా వెల్లడి చేస్తుంది. స్టాక్ మార్కెట్లలో పెరిగిన అస్థిరత కారణంగా గ్యారెంటీ ప్రయోజనాలను అందించే ఉత్పత్తుల వైపు కస్టమర్ ప్రాధాన్యత మళ్లింది. గ్యారంటీడ్ బెనిఫిట్ ప్రొడక్ట్స్ మూలధన భద్రతను, స్థిరమైన రాబడిని అందిస్తాయి. ఈ ఉత్పత్తుల వర్గం ఆర్థిక స్థిరత్వాన్ని, ద్వితీయ ఆదాయ మూలాన్ని నిర్మించడానికి సాధ్యమయ్యే మార్గాన్ని అందిస్తుందని ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ వినోద్ హెచ్ పేర్కొన్నారు.

CHANGE OF NAME

I, **MARREDI MALLESWARAMMA** (Old Name), W/o. **MARREDDY SIVA REDDY**, R/o. D.No.1-32A, Yakamuru Village, Thotlavalluru Mandal, Krishna District - 521165, Andhra Pradesh, have changed my name to **MARREDDY MALLESWARI**. Hereafter my name is known as **MARREDDY MALLESWARI**.

CHANGE OF NAME

I, **JONNALA NAGA PURANDHARY** (Old Name), W/o. **MARREDDY PAVAN KUMAR**, R/o. D.No.1-32A, Yakamuru Village, Thotlavalluru Mandal, Krishna District - 521165, Andhra Pradesh, have changed my name to **MARREDDY NAGAPURANDHARI**. Hereafter my name is known as **MARREDDY NAGAPURANDHARI**.

CHANGE OF NAME

I, **MARREDI PAVAN KUMAR** (Old Name), S/o. **MARREDDY SIVA REDDY**, R/o. D.No.1-32A, Yakamuru Village, Thotlavalluru Mandal, Krishna District - 521165, Andhra Pradesh, have changed my name to **MARREDDY PAVAN KUMAR**. Hereafter my name is known as **MARREDDY PAVAN KUMAR**.

CHANGE OF NAME

I, **MARREDI SIVA REDDY** (Old Name), S/o. **MARREDDY VENKATA SUBBA REDDY**, R/o. D.No.1-32A, Yakamuru Village, Thotlavalluru Mandal, Krishna District - 521165, Andhra Pradesh, have changed my name to **MARREDDY SIVA REDDY**. Hereafter my name is known as **MARREDDY SIVA REDDY**.

తిరుపతి బహిరంగ సభకు సీపీఐ శ్రేణులు

విశాలాంధ్ర-విజయవాడ : 'దేశాన్ని కాపాడుకుందాం-రాష్ట్రాన్ని రక్షించుకుందాం' అనే లక్ష్యంతో సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 17వ తేదీన విశాఖపట్నంలో ప్రారంభమైన సీపీఐ బస్సు యాత్ర సెప్టెంబరు 8వ తేదీన తిరుపతిలో ముగింపు సందర్భంగా జరిగే భారీ ప్రదర్శన, బహిరంగ సభలో పాల్గొనేందుకు గురువారం విజయవాడ నగరం నుంచి సీపీఐ శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావులు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజ్యావ్యతిరేక విధానాలను ప్రజలకి వివరించేందుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టినట్లు చెప్పారు. ఆగస్టు 17వ తేదిన విశాఖస్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ నుంచి ప్రారంభమైన ఈ యాత్ర 26 జిల్లాల్లో పర్యటించి శుక్రవారం తిరుపతి నగరంలో ముగింపు సందర్భంగా ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ నగరం నుంచి సీపీఐ బృందం రైలుమార్గంలో తిరుపతికి వెళ్లారు. ఈ సభలో సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా ముఖ్యఅతిథిగా పాల్గొననున్నట్లు చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకుండా అన్యాయం చేసిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయటంపై దృష్టి పెట్టటం లేదని ఆరోపించారు. పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే ప్రయత్నాలను కేంద్రం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం 2019 ఎన్నికల ముందు అనేక హామీ ఇచ్చి మోసం చేసిందని మండిపడ్డారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చిన సీఎం జగన్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం చేసిన లబ్ధిదారులకు స్వాధీనపర్చటం లేదన్నారు. జగనన్న కాలనీలకు మౌలిక సౌకర్యాలు కల్పించి లబ్దదారులు ఇళ్ల నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయంగా రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుం దని విమర్శించారు. రాజ్యాంగ విలువలు పాటించకుండా నియంతృత్వ విధానాలకు పాల్పడుతున్న మోదీ, జగన్ ప్రభుత్వాలను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

దుర్గమ్మను దర్శించుకున్న సుప్రీం కోర్డ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా సతీసమేతంగా గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న జస్టిస్ దంపతులకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సబ్ కలెక్టర్ అదితి సింగ్, పాలక మండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో భ్రమరాంబలు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి అమ్మవారి దర్శనానికి తీసుకెళ్లారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారి పంచ హారతుల సేవలో పాల్గొన్నారు. ఆశీర్వాద మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. జస్టిస్ దంపతులకు అమ్మవారి చిత్రపటం, తీర్థప్రాదాలను అందజేశారు.

దుర్గమ్మను సన్నిధిలో దేవులపల్లి అమర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఏపీ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారుడు దేవులపల్లి అమర్ దంపతులు బెజవాడలోని ఇంద్రకీలాద్రి పై కొలువై ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. గురువారం ఆలయానికి చేరుకున్న అమర్ దంపతులకు ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానం పలికారు. దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు.

వేణుగోపాలస్వామిని దర్శించుకున్న కమిషనర్ వాణిమోహన్

విశాలాంధ్ర-గంపలగూడెం : నెమలి వేణుగోపాలస్వామి దేవస్థానంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా యూత్ సర్వీస్ ఆర్కియాలజీ మరియు మ్యూజియం డిపార్ట్మెంట్ కమిషనర్ వాణి మోహన్ స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వారికి స్వామివారి ఫోటోను, ప్రసాదాలను అందచేశారు. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శ్రీ స్వామివారికి తొమ్మిది రకాల ప్రసాదాలు స్వామివారికి వితరణ చేసి భక్తులకు పంపిణీ చేశారు. భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వాణా అధికారి శ్రీరామ వరప్రసాదరావు ,ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ దొంగిలిస్తూ దొరికిపోయాడు?

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): సెల్‌ఫోన్ దొంగిస్తూ ఓవ్యక్తి దొరికిపోయిన ఘటన గురువారం విజయవాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మచిలీపట్నంకు చెందిన ఓ వ్యక్తి ఈనెల 6వతేదీన సాయంత్రం దుర్గమ్మ దర్శనం కోసం వచ్చాడు. అనంతరం గోశాల ఎదురుగా ఉన్న సిమెంట్ బెంజీపై నిద్రపోయాడు. గుర్తుతెలియని వ్యక్తి అమ్మవారి నిద్రపోతున్న వ్యక్తి జేబులోని సెల్‌ఫోన్ తీసుకుని పారిపోతుండంగా పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు తెలిసింది. ఈమేరకు వన్‌టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కృష్ణవాటర్‌కు అంతరాయం

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం నుండి మూలపాడుకు కృష్ణ వాటర్ వెళ్ళు పైప్లైన్ ఇంటర్ కలెక్షన్ మరమ్మతులతో మూలపాడు లైన్లు కు వెళ్ళు కృష్ణ వాటర్ రెండు రోజులపాటు అంతరాయం కలగనున్నదని మైలవరం డి ఈ ఎం దయానంద్ తెలిపారు, కావున ప్రజలందరూ సహకరించాలని కోరారు.

నేటి నుంచి అమీనుద్దీన్ బాబా ఉరుసు మహోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ భవానీపురం స్వాతి సెంటర్‌లోని హజరత్ సయ్యద్ అమినుద్దీన్ బాబా వారి 39వ ఉరుసు మహోత్సవం ఈనెల 8 నుంచి ప్రారంభ కానున్నట్లు దర్గా ముతవల్లి సయ్యద్ మొహ్మద్ ఖాజామొయిద్దీన్ గురురం ఒక ప్రకనటలో పేర్కొన్నారు. ఈనెల ఉత్సవాలు రెండు రోజుల పాటు జరుగుతాయని పేర్కొన్నారు. 8వతేదీ ఉదయం 10:30గంటలకు ఉత్సవాలు ప్రారంభం, 9వతేదీన సాయంత్రం గంధం ఊరేగింపు బాబా వారి దర్గా నుంచి బయలుదేరి ప్రకాశ బ్యారేజీ,మార్కెట్, వించిపేట, సొరంగం మీదుగా దర్గాకు చేరుకుంటుంది. 10వతేదీన దీపారాధన అనంతరం అన్నదానం, ఖవ్వాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

కృష్ణానదికి భారీ వరద నీరు

విశాలాంధ్ర-కంచికచర్ల: తెలంగాణలో భారీగా కురుస్తున్న వర్షాలకు వైరా మునటికి భారీగా వరద నీరు రావడంతో మండలంలోని చెవిటికల్లు గ్రామం ఇసుక ర్యాంపులో లోపల మూడు కిలోమీటర్ల దూరంలో గురువారం లారీలు ప్రొక్లైన్లు ఉండిపోవడంతో వాటిని బయటకు తీసుకొచ్చేందుకు ఇసుక గుత్తేదారులు ప్రయత్నిస్తున్నారు. వరద ఉధృతం కావడంతో లారీ యజమానులు, డ్రైవర్లు, మిషన్ ఆపరేటర్లు ఒడ్డుకు చేరేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇసుక లారీలు, ప్రొక్లైన్ ఒడ్డుకి రావడానికి గంటలు పడుతుందని డ్రైవర్లు ఒడ్డుకు చేర్చాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి నుంచి వరద నీరు ప్రవహిస్తున్న, మూడు కిలోమీటర్ల లోపల ఉన్న ఇసుక రీచ్ లోకి సంబంధించిన అధికారులు అనుమతి ఇవ్వడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒకసారి 100 లారీలు పైగా నదిలో ఇరుక్కుపోవడంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన వాటిని బయటకు రప్పించిన విషయం తెలిసినదే ఇప్పుడు నిర్లక్ష్యంగా ఎందుకు వదిలారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

'గడపగడపకు ఓటరు వెరిఫికేషన్'

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ పట్టణ పరిధిలో ఇంటింటి వాటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఏ ఈ ఆర్ ఓ, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం గురువారం పర్యటించారు. పోలింగ్ స్టేషన్ 80- 105 పరిధిలో ఫామ్ సెవెన్ దరఖాస్తులను డోర్ టు డోర్ తనిఖీ చేశారు. ఫారం సెవెన్ లో నమోదు చేసిన మరణ, పర్మినెంట్ మైగ్రేషన్ మొదలగునవి వాటర్ జాబితాను పరిశీలించారు. వాటర్ జాబితాలో మార్పులు చేర్పులు నిమిత్తం అందిన దరఖాస్తులను పరిష్కరించడంలో సక్రమమైన రికార్డులను నమోదు చేసుకోవాలని అధికారులకు తగుచూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లెవెల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభించిన శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఇటీవల పునర్నిర్మాణం చేసిన ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ కార్యాలయాన్ని ఐజేయూ జాతీయ అధ్యక్షులు కే శ్రీనివాసరెడ్డి గురువారం ఉదయం పారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, విజయవాడ యూనిట్ అధ్యక్షులు చావా రవి, కార్యదర్శి కొండా రాజేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, ఐజేయూ కౌన్సిల్ సభ్యులు ఎస్కే బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు, దాసరి నాగరాజు, రామారావు,సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ రమణారెడ్డి, విజయవాడ అధ్యక్షులు సుబ్బారావు, ఏపీపీజే ఫోటో జర్నలిస్ట్ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, భాస్కరరావు, సాంబశివరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంబటి కుటుంబానికి శ్రీనివాసరెడ్డి పరామర్శ

ఇటీవల హృదోగంతో మృతి చెందిన ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు అంబటి ఆంజనేయులు కుటుంబాన్ని ఐజేయూ జాతీయ అధ్యక్షులు కే శ్రీనివాసరెడ్డి దంపతులు గురువారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ఆంజనేయులు మృతి చాలా బాధాకరమని ఆయన లేని లోటు ఐజేయూకు తీర్చడం చాలా కష్టమని ఆయన తెలిపారు. ఆయనతోపాటు అంబటి కుటుంబాన్ని ఏపీయూడబ్ల్యూజే నాయకులు అందరూ పాల్గొన్నారు.

ఐజేయూ నేత శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు వేడుక

ఐజేయూ నేత శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు వేడుకను ఘనంగా విజయవాడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. సతీ సమేతంగా విజయవాడకు వచ్చిన ఆయనకు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర, విజయవాడ అర్బన్ కార్యవర్గం ఘనంగా పుట్టిన రోజు వేడుకను నిర్వహించారు.ఈ సందర్భంగా సతీసమేతంగా వారిని ప్రెస్ క్లబ్‌లో శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే సభ్యులు అందరూ పాల్గొని శ్రీనివాసరెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలను అందజేశారు.

ఖరీఫ్‌కు ఈ క్రాఫ్ నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల మండలం రైతులు ఖరీఫ్-2023 పంటకాలంలో వేసిన పంటలను ఈ-క్రాప్ నందు నమోదు చేయడం జరుగుతుంది. కావున,మండలంలోని రైతులు అందరూ కూడా రైతు భరోసా కేంద్రం వద్ద తప్పనిసరిగా తాము వేసిన పంటలైన పెసర, ప్రత్తి, మొక్కజొన్న, నువ్వులు, మిర్చి, వరి మరియు కందులు మొదలగు పంటలు ఏవైనా సరే విధిగా ఈ-క్రాప్ నందు నమోదు చేయించుకోవాలి. ఈ-క్రాప్ నందు నమోదు అయిన వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అయిన పంట నష్టపరిహారం,వైఎస్సార్ ఉచిత పంటల భీమా పథకం,సున్నా వడ్డీ పంట రుణాలు, కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడం మొదలైనవి వర్తిస్తాయి.ఈ-క్రాప్ నందు పంట నమోదు చేయించుకోవడంతో పాటు ప్రతీ రైతు ఈ కేవైసీ కూడా తప్పనిసరిగా చేయించుకోవాలి దీనికి ఈ నెల 15 వ తేది వరకు మాత్రమే గడువు వుంది.కాబట్టి,రైతులు అందరూ కూడా ఈ గడువు లోపు ఈ-క్రాప్ నందు నమోదు చేయించుకొని మరియు ఈ కేవైసీ కూడా పూర్తి చేసుకోవాలి అని మండల వ్యవసాయాధికారి కే . విజయ్ కుమార్ రైతులను కోరారు.

9 నుంచి ఆదిభట్ల జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ కైవల్యానంద సరస్వతీ స్వామి వారి దివ్య ఆశీస్సులతో పుంభావ సరస్వతి, హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణ దాస వర్యుల159 జయంత్యుత్సవములు ఈనెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సత్యనారాయణపురం శివాజీ కేఫ్ సమీపానగల శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు బుర్రా పద్మనాభ శర్మ భాగవతులు,యనమండ్ర వెంకట కృష్ణయ్య లు తెలిపారు. ఆదిభట్లాన్వయుని శిష్య ప్రశిష్య వర్గం,అన్నమయ్య పరివారం, హైదరాబాద్, ష్లాంజేరి శంకరనారాయణ, హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఐదు రోజులు 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మధ్యాహ్నం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. నారాయణదాస వర్యుల వారి విగ్రహమునకు పూజాదికములు జరిపిన తర్వాత ఉత్సవములు ప్రారంభమవుతాయని తెలిపారు.

అధికారులతో ఎమ్మెల్యే రక్షణనిధి సమీక్ష

విశాలాంధ్ర-గంపలగూడెం : స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో వివిధ శాఖల మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశం గురువారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మండలం లోని వివిధ గ్రామాల్లో అవసరమైన చోట్ల విద్యుత్ లైన్లు, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని, జల జీవన మిషన్ కార్యక్రమంలో త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, ఈక్రాప్ నమోదు చేయాలని, నాడు నేడు పనులు, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపట్టిన పనులు వెంటనే పూర్తి చేయాలని వివిధ శాఖల అధికారులను శాసనసభ్యులు కొక్కిలిగడ్డ. రక్షణ నిధి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాదేశి క నియోజకవర్గ సభ్యులు కోట. సామ్యూల్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్రమల. పిచ్చిరెడ్డి, తహసిల్దార్ జి. బాలకృష్ణారెడ్డి మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వెస్టన్ డిజిటల్ డబ్ల్యుడీబ్లూ 'ఎస్ఎన్ 580 ఎన్వీఎంఈ' ఎస్ఎస్డీ

విశాలాంధ్ర-విజయవాడ: ప్రపంచంలో విజువల్ బ్రిలియెన్స్, డిజిటల్ కంటెంట్ క్రియేషన్‌కు డిమాండ్ పెరుగుతుందని, అందుకు తగ్గట్టు సృజనాత్మక నిపుణుల కోసం వెస్టన్ డిజిటల్ డబ్ల్యుడీబ్లూ 'ఎస్ఎన్580 ఎన్వీఎంఈ' ఎస్ఎస్డీ పరిచయం చేస్తున్నట్లు వెస్టన్ డిజిటల్ సీనియర్ డైరెక్టర్ ఆఫ్ సేల్స్ (ఇండియా) ఖలీద్ వానీ తెలిపారు. రిచ్ కంటెంట్ ఉత్పత్తి, వినియోగానికి మద్దతు ఇచ్చే అధునాతన సాంకేతికతలకు ఇది మార్గం సుగమం చేస్తోందన్నారు. వినియోగదారులు, విద్యార్థులు, నిపుణుల కోసం, వారి ఊహలను ప్రవహింప జేయడానికి వేగవంతమైన, నమ్మదగిన సాధనాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అవార్డు-విజేత ఎస్ఎస్డీ పోర్ట్‌ఫోలియో ఆధారంగా వెస్టన్ డిజిటలల్ డబ్ల్యుడీబ్లూ 'ఎస్ఎన్580 ఎన్వీఎంఈ' సాలిడ్ స్టేట్ డ్రైవ్ (ఎస్ఎస్డీ)ని విడుదల చేశామన్నారు. ఇది ఎన్వీఎంఈ పీసీఐఈ (ఆర్) జెన్ 4.0 అంతర్గత ఫ్లాష్‌డ్రైవ్ అనేది ప్రస్తుత పీసీలను అప్‌గ్రేడ్ చేసేటప్పుడు లేదా కస్టమ్ బిల్డ్‌ను ఎలివేట్ చేసేటప్పుడు సృజనాత్మక ఔత్సాహికుల సంఘం నిపుణుల కోసం ఉద్దేశించ బడిందన్నారు. భారతదేశంలో లీనమయ్యే డిజిటల్ కంటెంట్‌కు డిమాండ్ పెరుగుతున్నందున, అధిక-పనితీరు గల సాధనాల అవసరం కూడా పెరుగుతుందన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్ కె పి వి వి హిందూ హైస్కూల్స్ కమిటీ కోశాధికారి గోళ్ళ బాబా విజయ్‌కుమార్ చెప్పారు. స్పోర్ట్స్ ఎక్సెలెన్సీ అవార్డు 2023-24 రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన నేపథ్యంలో పాటశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.వి.సత్యప్రసాద్, లక్ష్మీలను పాలకవర్గ సభ్యులు సత్కరించారు. పాఠశాల కమిటీ ప్రథమ కార్యదర్శి కేఎల్వి మోహనరావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. ప్రణాళిక రూపొందించుకొని కష్టించే ఉపాధ్యాయులు ఉండబట్టే ఎస్ కే పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ 120 ఏళ్లుగా విజయకేతనం ఎగరవేస్తుందనీ ఆయన కొనియాడారు. కార్యదర్శి మోహనరావు మాట్లాడుతూ 26 జిల్లాలలో వేలాది పాఠశాలలు ఉండగా హిందూ హైస్కూల్ క్రీడల్లో ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. ఇది హిందూ హైస్కూల్స్ కమిటీకి గర్వకారణం అన్నారు. బీఈడీ కళాశాల కమిటీ అధ్యక్షులు ఉసిరిక ఉమామహేశ్వరరావు, కేబీఎన్ కళాశాల కమిటీ కోశాధికారి అన్నం రామకృష్ణారావు మాట్లాడుతూ ఎనిమిది విద్యాసంస్థల్లో సుమారు 14 వేల మంది విద్యార్థులు, సుమారు 600 మంది ఉపాధ్యాయ సిబ్బందితో హిందూ హైస్కూల్ కమిటీ విరాజిల్లుతుందన్నారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎం అనసూయని కమిటీ ప్రతినిధులు సత్కరించారు. మద్ది సుబ్బారావు ఆంగ్ల మీడియం పాఠశాల కమిటీ అధ్యక్షులు మద్ది సుబ్బారావు, కోశాధికారి కొత్త నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యా వ్యాప్తికి నిరంతర కృషి జరుపుతున్న తమ విద్యాసంస్థల్లో విద్యతో పాటు క్రీడలు, ఎన్ సి సి, సాంస్కృతిక విభాగాలకు సైతం పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె నారాయణ రావు, కేబీఎన్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి ఎల్ రమేష్, పాతబస్తీలోనే పలు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేద వర్గాల భూములకు సాగునీరు ఇవ్వాలి

విశాలాంధ్ర-నందిగామ: రుద్రవరం గ్రామం వద్ద సుమారు 17 సంవత్సరాల క్రితం ఏపిఐడిసి వైరాఏరు ఒడ్డున స్కీము నిర్మాణం చేశారు. నిర్మాణ సమయంలో గ్రామ ఎస్సీ మాదిగ కులస్తులు కు 30 ఎకరాలు ఆయకట్టు ఉంది. ఎస్సీలకు ప్రత్యేకంగా ఒక వాల్ కేటాయించడం జరిగింది. ఆ వాల్ ద్వారా ఎస్సీ భూములు పండించుకొనుచు ఇప్పటివరకు జీవనం సాగిస్తున్నారు. ఆ స్కీం పై పనిచేసిన ప్రెసిడెంట్ ఎస్సీ వారికి నీరు రాకుండా చేస్తున్నారు. ప్రస్తుత స్కీం ప్రెసిడెంట్ నాదేండ్ల శ్రీనివాస్ చౌదరి ఎస్సీ, ఎస్టి వారికి నీరు ఇవ్వనని మాకు నీరు వచ్చే వాల్ ను డమ్మీ చేశారు. అదేంటే అని డాక్యుమెంట్ రైటర్ అడుగగా నేను మీకు నీరు వదలను మీ ఎస్సీ వారికి నీరు వదిలితే మా అగ్రవర్ణలకు నీరు చాలదని మావి ఆరుదల పొలాలని మీవి మాగాణి భూములని చెబుతూ మీకు వాలు వదలనని నీటి సరఫరా నిలిపివేశారు. ఈ విషయాన్ని ఏపీ ఐ డి సి, దీనికి డి ఈ, ఏ ఈ కి తెలియజేసినా మని అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని దళిత రైతులు వాపోయారు. మాకు వచ్చే నీటిని పక్క గ్రామాలకు సరఫరా చేస్తూ అమ్ముకుంటు న్నారని ఆరోపించారు కావున మాకు వాలు నిర్మాణం ప్రత్యేకంగా చేయించి నీరు ఇప్పించి పంటలు వేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని దళిత రైతులు, స్కీము ఉపాధ్యక్షులు జిల్లేపల్లి గురవయ్య రైతులు జిల్లేపల్లి వెంకటేశ్వరరావు, పుల్లయ్య, బాబురావు, పాల్గొన్నారు.

రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించుకోవాలి

విశాలాంధ్ర-వీరులపాడు : రైతులు తమ పంటలను ఈ క్రాప్ నందు నమోదు చేయించుకున్న వారికి మాత్రమే ప్రభుత్వ పరిహారాలు అందుతాయని వీరులపాడు మండల వ్యవసాయ అధికారి బి.జోగేంద్ర ప్రసాద్ గురువారం తెలిపారు. ఖరీఫ్ 2023లో వేసిన పంటలను ఈ క్రాప్‌లో నమోదు చేస్తారని ప్రతి రైతు రైతు ఆర్బికేల వద్ద తప్పనిసరిగా తాము వేసిన పంటలను(పెసర, ప్రత్తి, మొక్కజొన్న,నువ్వులు, మిర్చి, వరి, కందులు) మొదలగు పంటలను విధిగా ఈ క్రాప్ నందు నమోదు చేయించుకోవలని రైతులకు సూచించారు. ఈ నెల 15 వ తేది వరకు రైతులు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవలెనని మండల వ్యవసాయాధికారి బి. జోగేంద్ర ప్రసాద్ రైతులను కోరారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): హరేకృష్ణ సేవా భక్త బృందం ఆధ్వర్యంలో గురువారం విజయవాడ పాతరాజ రాజేశ్వరి పేటలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత శ్రీకృష్ణ భగవానునికి ప్రీతికరమైన గోపూజ, గోప్రదక్షిణ, శ్రీ గోపాలకృష్ణ స్వామివారికి తులసి దళములచే అర్చన, పుష్పాంజలి, హారతి, హరినామ సంకీర్తన, ఉయ్యాల సేవ, శోభాయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ హజరైయ్యారు. అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు హరేకృష్ణ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యలకల చలపతిరావు,తురాల లీలా వెంకట ప్రసాద్, తురాల లోసింహరాజ్ యాదవ్, రాము, సతీష్, తురాల బాలాంబిక జగదీశ్వరి యాదవ్, తురాల చానుక యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

KVB Karur Vysya Bank Smart way to bank

గవర్నర్‌పేట, విజయవాడ.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ తెలిపిన నగలను బ్యాంకు వారు బహిరంగ వేలం ద్వారా వేలం వేయ నిర్ణయించినారు కావున తెలియజేయడమైనది.

వేలం జరుగు స్థలము : ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, గవర్నర్‌పేట బ్రాంచి, డోర్ నెం : 27-16-81, జీవన్‌కృష్ణా బిల్డింగ్ (ఎల్ఐసి), బీసెంట్‌రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002. ఫోన్స్ : 2574776, 2579613 .

నగల తనిఖీ, సమయం : 22/09/2023 మ॥3.00 గం.ల నుండి మ॥ 3-30 గం.ల వరకు

వేలం జరుగు తేదీ, సమయం : 22/09/2023 సా॥ గం.3-45 ని.లకు.

వ. సం.	ఋణగ్రహీత పేరు & చిరునామా	ఖాతా నెం.	మొ॥ బరువు	నికర బరువు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు (రూ.)
1)	పేర్ల మాధురి, భర్త అంజనేయులు ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-4, 2వ ఫ్లోర్, సౌందర్య అపార్ట్మెంట్, పాస్‌పోర్టు ఆఫీసు దగ్గర, పున్నమతోట, విజయవాడ -10.	1413902000000244	99.00	91.000	3,58,000	10,000
2)	పేర్ల మాధురి, భర్త అంజనేయులు ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-4, 2వ ఫ్లోర్, సౌందర్య అపార్ట్మెంట్, పాస్‌పోర్టు ఆఫీసు దగ్గర, పున్నమతోట, విజయవాడ -10.	1413902000000250	79.600	73.000	2,87,000	10,000
3)	పేర్ల మాధురి, భర్త అంజనేయులు ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-4, 2వ ఫ్లోర్, సౌందర్య అపార్ట్మెంట్, పాస్‌పోర్టు ఆఫీసు దగ్గర, పున్నమతోట, విజయవాడ -10.	1413902000000269	103.100	92.000	3,62,000	10,000
4)	పేర్ల మాధురి, భర్త అంజనేయులు ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-4, 2వ ఫ్లోర్, సౌందర్య అపార్ట్మెంట్, పాస్‌పోర్టు ఆఫీసు దగ్గర, పున్నమతోట, విజయవాడ -10.	1413902000000310	130.600	122.000	4,90,000	10,000
5)	పేర్ల మాధురి, భర్త అంజనేయులు ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-4, 2వ ఫ్లోర్, సౌందర్య అపార్ట్మెంట్, పాస్‌పోర్టు ఆఫీసు దగ్గర, పున్నమతోట, విజయవాడ -10.	1413902000000326	151.80	140.00	5,62,000	10,000

ముఖ్య నియమ నిబంధనలు :

1) పైన తెలిపిన ఋణ గ్రహీతలకు గతంలో జారీచేసిన నోటీసులకు (అవి ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చినను) దీనినే ఆఖరి నోటీసుగా భావించ వలసినది.
2) ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
3) ధరావత్తును బ్యాంక్ వారిచే వేలం తేదీ మ॥ 12-00 గం.ల వరకు మాత్రమే స్వీకరించబడును.
4) విజయవంతమైన పాటదారుడు వేలం తేదీ సా॥ 4-00 గం.ల లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను.
5) నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరి చూసుకోవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించజాలదు.
6) ఏ విధమైన ముందస్తు ప్రకటన లేకుండానే వేలంను పాక్షికముగా గానీ పూర్తిగా గాని రద్దు చేయు అధికారము బ్యాంక్‌కు కలదు.
7) పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికముగా దాఖలు చేయుట తప్పనిసరి.
8) ఇతర పూర్తి నియమ నిబంధనల కొరకు పైన ఉదహరించిన బ్రాంచి నందు సంప్రదించగలరు.
9) అమ్మకపు పన్నును కొనుగోలుదారుదే భరించవలసి ఉంటుంది.

(నోట్ : ఆన్‌లైన్‌లో కూడా ఆక్షన్ నిర్వహించబడును.)

విజయవాడ
07-09-2023

ఇట్లు
ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్., బ్రాంచి మేనేజర్